


# విధేయత

*యేసయ్య మధురమైన నామమునకు స్తోత్రము కలుగును గాక!*

**మూలవాక్యము: - హెబ్రీ 5:8** కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను.

**యేసుక్రీస్తు ప్రభువుల వారు** చెప్పిన ఒక ఉపమానాన్ని మనం ధ్యానిస్తే విధేయత అంటే ఏమిటో అర్థం అవుతుంది.

**Matthew(మత్తయి సువార్త) 21:28,29,30** మీకేమి తోచుచున్నది? ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. అతడు మొదటివాని యొద్దకు వచ్చి కుమారుడా, నేడు పోయి ద్రాక్షతోటలో పని చేయుమని చెప్పగా

వాడుపోను అని యుత్తరమిచ్చెను గాని పిమ్మట మనస్సు మార్చుకొని పోయెను.

అతడు రెండవవానియొద్దకు వచ్చి ఆ ప్రకారమే చెప్పగా వాడు అయ్యా, పోదుననెను గాని పోలేదు. ఈ యిద్దరిలో ఎవడు తండ్రి యిష్టప్రకారము చేసినవాడని వారి నడిగెను.

**పై వచనాలను ధ్యానం చేస్తే మొదటి కుమారుడు తండ్రి మాటను మొదట అంగీకరించనప్పటికి, తర్వాత మనస్సు మార్చుకొని దానిని పాటించాడు. అప్పగించబడిన పనిని సక్రమముగా చేసి దానిని ముగించాడు గనుక ఆ మొదట కుమారుడు తండ్రికి విధేయత చూపినట్లు అర్థమౌతుంది. అయితే రెండవ కుమారుడు తండ్రి చెప్పిన మాటను విని అంగీకరించినప్పటికీ దానిని పాటించలేదు. విధేయత అనగా చెప్పబడిన మాటను అంగీకరించడం, మరియు పాటించడం. ఇచ్చిన పనిని సక్రమముగా చేసి ముగించడం అని అర్థం చేసుకోవాలి.**

## I. విధేయత ఎలా వస్తుంది?

- **శ్రమల వలన విధేయత నేర్చుకుంటాము:**

  **హెబ్రీ 5:8** కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను

- **బాధ వలన విధేయత నేర్చుకుంటాము :**

  **యోబు 36:15** శ్రమపడువారిని వారికి కలిగిన శ్రమవలన ఆయన విడిపించును బాధవలన. వారిని విధేయులుగా చేయును.

- **పరిశుద్ధత వలన విధేయత నేర్చుకుంటాము :**

  **1 పేతురు 1:2** ఆత్మవలని పరిశుద్ధత పొందినవారై విధేయులగుటకును, యేసుక్రీస్తు రక్తమువలన ప్రోక్షింపబడుటకును ఏర్పరచబడినవారికి

## II. *దేనికి విధేయత చూపించాలి.*

- **సత్యమునకు విధేయత చూపించాలి:**

  **1 పేతురు 1:22** **మీరు సత్యమునకు విధేయులవుటచేత** మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటము గాను ప్రేమించుడి.

- **విశ్వాసమునకు విధేయత చూపించాలి:**

  **రోమా 1:6** ఈయన నామము నిమిత్తము సమస్త జనులు **విశ్వాసమునకు విధేయులగునట్లు** ఈయనద్వారా మేము కృపను అపొస్తలత్వమును పొందితిమి.

- **నిబంధనకు విధేయత చూపించాలి:**

  **నిర్గమ 24:7** అతడు నిబంధన గ్రంథమును తీసికొని ప్రజలకు వినిపింపగా వారు యెహోవా చెప్పినవన్నియు చేయుచు విధేయులమై యుందుమనిరి.

- **యెహోవా మాటకు విధేయత చూపించాలి:**

  **Jeremiah(యిర్మీయా) 42:6** మాకు మేలు కలుగునట్లు మేము మన దేవుడైన యెహోవా మాట విను వారమై, అది మేలేగాని కీడేగాని మేము ఆయనయొద్దకు నిన్ను పంపువిషయములో మన దేవుడైన యెహోవా సెలవిచ్చు మాటకు విధేయుల మగుదుము.

- **దేవుని ధర్మశాస్త్రమునకు[ వాక్యమునకు] విధేయత చూపించాలి:**

  **Nehemiah(నెహెమ్యా) 10:27,28** అయితే జనులలో మిగిలినవారు,

  అనగా దేవుని ధర్మశాస్త్రమునకు విధేయు లగునట్లు దేశపు జనులలో ఉండకుండ తమ్మును తాము వేరుపరచుకొనిన యాజకులు లేవీయులు ద్వారపాలకులు గాయకులు నెతీనీయులు అందరును, దేవుని దాసుడైన మోషేద్వారా నియమించబడిన దేవుని ధర్మశాస్త్రము ననుసరించి నడుచుకొనుచు, మన ప్రభువైన యెహోవా నిబంధనలను కట్టడలను ఆచరించుదుమని శపథము పూని ప్రమాణము చేయుటకు కూడిరి.




**Psalms(కీర్తనల గ్రంథము) 18:44** నా మాట చెవిని పడగానే వారు నాకు విధేయులగుదురు అన్యులు నాకు లోబడినట్లు నటించుదురు

- **క్రీస్తు సువార్తకు విధేయత చూపించాలి:**

**2 Corinthians(రెండవ కొరింథీయులకు) 9:13** ఏలాగనగా క్రీస్తుసువార్తను అంగీకరింతుమని ఒప్పుకొనుట యందు మీరు విధేయులైనందుచేతను, వారి విషయమును అందరి విషయమును ఇంత ఔదార్యముగా ధర్మము చేసినందుచేతను, ఈ పరిచర్య మూలముగా మీ యోగ్యత కనబడినందున వారు దేవుని మహిమ పరచుచున్నారు.

## III. ఎవరు ఎవరికి విధేయత చూపించాలి:

- **పిల్లలు తల్లిదండ్రులకు విధేయత చూపించాలి :**

**ఎఫెసి 6:1** పిల్లలారా, ప్రభువునందు మీ తలిదండ్రులకు విధే యులైయుండుడి; ఇది ధర్మమే.

- **దాసులు యజమానులకి విధేయత చూపించాలి:**

**ఎఫెసి 6:5** దాసులారా, యథార్థమైన హృదయముగలవారై భయముతోను వణకుతోను క్రీస్తునకువలె, శరీర విషయమై మీ యజమానులైనవారికి విధేయులై యుండుడి.

- **భార్య భర్త కి విధేయత చూపించాలి:**

**కొలొసి 3:18** భార్యలారా, మీ భర్తలకు విధేయులై యుండుడి; ఇది ప్రభువునుబట్టి యుక్తమైయున్నది.

- **సహోదరులు ప్రభువు పనిలో ప్రయాసపడు వారికి విధేయత చూపించాలి:**

**1 కొరింథీ 16:16** కాబట్టి సహోదరులారా, అట్టివారికిని, పనిలో సహాయముచేయుచు ప్రయాసపడుచు ఉండు వారికందరికిని మీరు విధేయులై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను.

- **పితరుని ఆజ్ఞకు విధేయత చూపించాలి:**

**Jeremiah(యిర్మీయా) 35:14** ద్రాక్షారసము త్రాగవద్దని రేకాబు కుమారుడైన యెహోనాదాబు తన కుమారుల కాజ్ఞాపించిన మాటలు స్థిరముగా ఉన్నవి, నేటివరకు తమ పితరుని ఆజ్ఞకు విధేయులై వారు ద్రాక్షారసము త్రాగకున్నారు; అయితే నేను పెందలకడ లేచి మీతో బహుశ్రద్ధగా మాటలాడి నను మీరు నా మాట వినకున్నారు.

- **అధిపతులకు, అధికారులకు విధేయత చూపించాలి:**

  **Titus(తీతుకు) 3:1** అధిపతులకును అధికారులకును లోబడి విధేయులుగా ఉండవలెననియు,

- **దేవుని కుమారుని[యేసుక్రీస్తు]కి విధేయత చూపించాలి :**

  **యోహాను 3:36** కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవముగలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచి యుండును.

  **Hebrews(హెబ్రీయులకు) 5:10** తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను.

- **యెహోవాకు విధేయత చూపించాలి :**

  **Exodus(నిర్గమకాండము) 24:7** అతడు నిబంధన గ్రంథమును తీసికొని ప్రజలకు వినిపింపగా వారుయెహోవా చెప్పినవన్నియు చేయుచు విధేయులమై యుందుమనిరి.

## IV. *విశ్వాసులు అన్ని విషయములలో విధేయత చూపించాలి :*

**2 కొరింథీ 2:9** మీరన్ని విషయములందు విధేయులై యున్నారేమో అని మీ యోగ్యత తెలిసికొనుటకే గదా పూర్వము వ్రాసితిని.

## *విధేయత చూపించడం వలన కలిగే ప్రతిఫలం:*

- **విధేయత వలన పరిశుద్ధాత్మ అనుగ్రహించబడుతుంది:**

  **అ. కా. 5:32** మేమును, దేవుడు తనకు విధేయులైన వారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమై యున్నామని చెప్పిరి.

- **విధేయత వలన నీతిమంతులుగా చేయబడుతాము:**

  **రోమా 5:19** ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, ఆలాగే ఒకని విధేయతవలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు.

- **విధేయత వలన నిత్య రక్షణ కలుగుతుంది :**

  **Hebrews(హెబ్రీయులకు) 5:10** తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను.




***హెచ్చరిక:***

యోహాను 3:36 కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచి యుండును.

**ప్రభువు నందు ప్రియమైనవారలారా, ఈ లెంట్ దినాలలో మన అవిధేయతలను తీసివేసుకొని వాక్యము చెప్పినట్లు విధేయత నేర్చుకొనేవారుగా ఉందాం. పరిశుద్ధాత్మను పొందుకుందాం. నిత్యజీవమును చేపడదాం.అలాంటి ధన్యత యేసయ్య మనకందరికి దయచేయును గాక............ AHMANE.**



**తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను.**